ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.03.2025 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని కొన్ని మైనింగ్ కంపెనీల్లో మహిళల కోసమే ప్రత్యేకంగా గనులు కేటాయించాలని ప్రతిపాదించినట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
2. కీలకమైన విధాన నిర్ణయాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ సాయంత్రం సచివాలయంలో ప్రారంభమైంది.
3. SLBC సొరంగ ప్రాంతంలో ప్రకంపనల గురించి హెచ్చరిస్తూ నివేదికలు వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం సొరంగ నిర్మాణాన్ని కొనసాగించిందని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు ఆరోపించారు.
4. నేరస్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని హైదరాబాద్ నగర పోలీసులకు రాష్ట్ర బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

WOMEN’S DAY - 1

దేశంలోని కొన్ని మైనింగ్  కంపెనీల్లో మహిళలకు ప్రత్యేకంగా గనులు కేటాయించాలని తమ మంత్రిత్వ శాఖ ప్రతిపాదిస్తున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక గనుల్లో కార్మికుల నుంచి అధికారుల వరకు అందరూ మహిళలే వుంటారని ఆయన చెప్పారు. అలాగే మైనింగ్ రంగంలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ఆలోచన కూడా ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో “మైనింగ్ రంగంలో మహిళలు” పేరిట ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. ఈ ప్రతిపాదనపై త్వరలోనే ప్రధానమంత్రితో చర్చిస్తానని కిషన్ రెడ్డి చెప్పారు. భారత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, ప్రత్యేకించి మైనింగ్ రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. అన్ని రంగాల్లోను మహిళా ఉద్యోగులు 50 శాతం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యాన్ని అవలీలగా ఛేదించవచ్చని మంత్రి అన్నారు.

(బైట్ – కిషన్ రెడ్డి)

ప్రధానమంత్రి నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్ సహ అనేక పథకాలను అమల్లోకి తెచ్చిందని, అతి సత్ఫలితాలను కూడా ఇస్తున్నాయని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.  మహిళల అభివృద్ధి కోసం తమ మంత్రిత్వ శాఖ చేయవలసిందల్లా చేస్తోందని, కేంద్ర గనుల శాఖ సహాయమంత్రి సతీష్ చంద్ర అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ను సాధించడానికి మహిళల భాగస్వామ్యం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

(సతీష్ చంద్ర బైట్)

వివిధ గనుల్లో పని చేస్తున్న  మహిళా కార్మికులకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గనుల సంయుక్త కార్యదర్శి ఫరీదా ఎమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.డి.పి

SECRETARIAT

పాలనాపరమైన కీలక నిర్ణయాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ సాయంత్రం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉప వర్గీకరణ, బడ్జెట్ సమావేశాలు తదితర అంశాలపై మంత్రివర్గం చర్చిస్తుంది. మరి కొన్ని రోజుల్లో జరగనున్న బడ్జెట్ సమావేశాలపై కూడా కేబినెట్ దృష్టి సారిస్తోంది. సమావేశాలు ఎన్ని రోజులపాటు జరగాలి, గవర్నర్ ఉపన్యాసాన్ని ఎప్పుడు ఆమోదించాలి అన్న అంశాలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరుగుతోంది.

SDP

KTR – SLBC

SLBC సొరంగ ప్రాంతంలో భూ ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తూ నివేదికలు వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం స్వార్ధ ప్రయోజనాల కోసం సొరంగ నిర్మాణ పనులు కొనసాగించి, ఎనిమిది మంది కార్మికుల ప్రాణాలతో చలగాటం ఆడుతోందని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు ఆరోపించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించిందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. సహాయ చర్యలకు కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చవుతోందని, ఇందుకు రాష్ట్ర మంత్రివర్గం పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 2022లోనే ఆమ్బర్గ్ టెక్ ఏజి కంపెని సొరంగం వద్ద సర్వే నిర్వహించి, ఇలాంటి ప్రమాదాలు జరగవచ్చని హెచ్చరించిందని తారక

రామారావు తెలిపారు. ఈ ప్రాంతంలో బలహీనమైన రాళ్ల నిర్మాణాలు, తీవ్రమైన నీటి లీకేజీలు వున్నాయని తెలిపిందన్నారు. ఈ నివేదికలో ప్రస్తావించిన బలహీనమైన ప్రాంతంలోనే ఇప్పుడు ప్రమాదం జరిగిందని ఆయన చెప్పారు. 2022లో భారత భౌగోళిక సర్వే మాజీ డైరెక్టర్ జనరల్ మండపల్లి రాజు నిర్వహించిన సర్వేలో ఉపరితల పరిస్థితులను సరిగా అంచనా వేయకుండానే సొరంగ నిర్మాణం మొదలుపెట్టారని నివేదించినట్టు తారక రామారావు తెలియజేశారు.

PN

**SLBC Tunnel**

SLBC టన్నెల్ లోపల చిక్కుకున్న ఎనిమిది కార్మికుల ఆచూకి గుర్తించేందుకు కేరళ నుంచి ప్రత్యేకంగా క్యాడావర్ శునకాలు రప్పించినట్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి ఆయన టన్నెల్ వద్ద ఐఐటి నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనికాధికారులు, ఎన్.డి.ఆర్.ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. సైనికాధికారులు ఈ ఉదయం ఎన్.డి.ఆర్.ఎఫ్, సింగరేణి, ఐ.ఐ.టి నిపుణులతో పాటు టన్నెల్ లోపలికి వెళ్ళి సహాయక చర్యలకు సంబంధించిన సూచనలు చేశారు. టన్నెల్ లోపల పనిచేసేవారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

పిటిసి నాగర్ కర్నూల్

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

PRABHAKAR

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై ప్రజలు, ప్రత్యేకించి మేధావులు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ MLA NVSS ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ MLC ఎన్నికల్లో ఇద్దరు బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం మేధావి వర్గాలు బీజేపీకే పట్టం కట్టాయడనడానికి స్పష్టమైన సంకేతమని ఆయన అభిప్రాయపడ్డారు. BRS ప్రభుత్వం మోసపూరిత విధానాలకు అర్థం చేసుకోవడానికి ప్రజలకు పదేళ్ళు పట్టిందని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానాల డొల్లతనం అర్థం చేసుకోవడానికి అదే ప్రజలకు 14 నెలలు మాత్రమే పట్టిందని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. MLC ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని ఆయన అన్నారు.

PN

ములుగు

ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధించి నష్టపోయినటువంటి రైతుల క్షేత్ర పరిశీలన చేసి వ్యవసాయ శాఖ తరపున నష్టపోయిన రైతుల జాబితా తయారుచేసి సంబంధిత గ్రామపంచాయతీలలో ఎమ్మార్వో ఆఫీస్ లలో, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈ రోజు నుండి వారం రోజులపాటు ప్రదర్శించటం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ ఆకాశవాణికి తెలియజేశారు.

(వ్యవసాయ అధికారి బైట్)

పిటిసి ములుగు

GHMC

పరిశుభ్రతా ప్రమాణాలు పాటించని వారిపై జరిమానాలు విధించడం ద్వారా కఠిన చర్యలు తీసుకునేందుకు GHMC ఒక మొబైల్ యాప్ ను ప్రారంభించనుంది. ఇది అందుబాటులోకి వస్తే నాలాలను చెత్తతో నింపేవారు, ఖాళీ స్థలాలు, చెరువుల్లో చెత్త వేసేవారు, బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేసేవారు భారీ జరినామాలు చెల్లించాల్సి వస్తుంది. అలాగే వ్యర్థ పదార్థాలు అక్రమంగా తరలించడానికి ఉపయోగించే వాహనాలను కూడా సీజ్ చేసే వీలుంది. కొత్తగా అమల్లోకి వచ్చే ఈ వ్యవస్థ ద్వారా GHMC అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఫొటోలు తీస్తూ, నియమాలు అతిక్రమించిన వారి వివరాలను నమోదు చేస్తూ, డిజిటల్ గా జరిమానాలను వసూలు చేస్తారు.

PTC/HYD

PONNAM

నేరస్తుల విషయంలో కఠిన వైఖరితో వ్యవహరించాలని, బాధితులకు సత్వర న్యాయం అందించేలా సమర్థంగా పని చేయాలని హైదరాబాద్ పోలీసులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్ కాస్మోపాలిటన్ నగరం కావడంతో పర్యాటక, ఐటీ రంగాలు భారీ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. అంబర్పేట్ లో DCP ఈస్ట్ జోన్ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంబర్ పేటలో నూతన డిసిపి తూర్పు మండల కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశాక మంత్రి మాట్లాడుతూ... సి.సి టీవి ఏర్పాట్ల వల్ల నేరస్తులను పట్టుకోవడం, తద్వారా వారి పట్ల కఠినంగా వ్యవహరించడం పోలీసులకు సులభమైనదని చెప్పారు.

WEATHER

రానున్న మూడు రోజుల్లో తెలంగాణాలోని కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున పొగ మంచుతో కూడిన వాతావరణం కనిపిస్తుందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల్లో గరిష్ఠ, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ మేర తక్కువగా నమోదు కావచ్చని, ఆ తరువాత క్రమంగా పెరగవచ్చని తన రోజు వారీ నివేదికలో పేర్కొంది.

పి.ఎన్

డి.బాలకృష్ణ

దూరదర్శన్ హైదరాబాద్ కేంద్ర మాజి డైరెక్టర్ డాక్టర్ డి.బాలకృష్ణ ఈ మధ్యాహ్నం హైదరాబాద్ లో దివంగతులయ్యారు. ఆయన వయసు 92 సంవత్సరాలు. బాలకృష్ణ విశాఖపట్నం ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ గా కూడా సేవలందించారు.

**PRABHAKAR:** State BJP Vice President and Uppal ex-MLA NVSS Pabhkar today said that people, particularly the intellectual community, is not happy with the functioning of the Congress government in the State. Addressing a press conference at State Party office at Nampally in Hyderabad, Prabhakar asserted that victory of two BJP candidates in the just MLC elections is a clear indication that intellectuals community have voted for BJP candidates in Medak-Nizamabad-Karimnagar-Adilabad graduate and teacher constituencies MLC elections.Senior BJP leader said people took 10 years to understand deceitful tactics of BRS government while people took only 14 months to understand hollow and tall promises of Chief Minister Revanth Reddy government and results of MLC elections is a slap on the face of State Congress government. PN 11

**WEATHER:** Mist or hazy conditions are likely to prevail during morning hours at isolated places in Telangana during the next three days, Meteorological Centre said in its daily weather report that the maximum and minimum temperatures are likely to be below normal by 2-3 degrees Celsius in the state during the next two days, may see a gradual rise by 2-3 degrees Celsius. Dry weather is likely to prevail in Telangana during the next seven days. The highest maximum temperature of 38.6 degrees Celsius was recorded in Khammam district yesterday, the report added.PN

**SECRETARIAT:** The state Cabinet meeting, Chaired by Chief Minister A Revanth Reddy, began at the Secretariat this evening to discuss crucial policy decisions . The agenda includes BC reservations, SC sub classification, budget session and other issues. With the budget session to be conducted in a few days, the Cabinet is expected to decide on the number of days the session to be held, besides approving the Governor's Address. SDP 6

**TTD:** TTD Chairman BR Naidu launched the delicious Vada prasadam serving program today for devotees at the Tarigonda Vengamamba Anna Prasadam Bhavan in Tirumala . Speaking on the occasion, Naidu said that he intended to add an additional item to the devotees in the Anna Prasadam menu. Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu agreed to adding the item he said. The TTD Chairman informed daily 35 thousand vadas will be served to the devotees at the Anna Prasada Kendra from 10.30 AM to 4 PM. DESK 7

**KTR-SLBC:** BRS working President K T Rama Rao today alleged that despite having reports warning about the seismic activities the SLBC tunnel site, the State government continued tunnel operations for its selfish gains, which claimied eight lives. In a statement, Taraka Rama Rao condemned the negligence on the State government, stating that the state cabinet must take full responsibility for both the irreparable loss of lives and the wastage of crores of rupees of public money. He

said the Tunnel Seismic Prediction (TSP) survey conducted by Amberg Tech AG in 2022 had already predicted and warned about the accident well in advance. It also highlighted the presence of weak rock formations and severe water leakages. He pointed out that the recent accident occurred precisely in the fault zone mentioned in the report. In another geological survey report conducted in 2022 by former Director General of the Geological Survey of India, Mandapalli Raju, and a geologist Rituraj Deshmukh indicated that the tunnel construction began without properly assessing the surface conditions. PN 14

**TUNNEL:** Cadaver dogs of Kerala Police will be joining SLBC tunnel partial collapse rescue operation. The cadaver dogs (that are specially trained to locate missing humans, human bodies) and the officers handling them left for Hyderabad, Kerala government said in a statement. The dogs were sent for the rescue operation following a request by the State Disaster Management Authority whose help in the matter was sought by the National Disaster Management Authority, the statement said. PN 6

**GHMC:** The Greater Hyderabad Municipal Corporation (GHMC) is set to take strict action against those violating sanitation norms, with the launch of a mobile App for imposing fines. Those caught littering, dumping waste into nalas, throwing debris in open spaces or water bodies, or failing to maintain proper waste disposal systems or urinating in public places will face heavy penalties. Vehicles used for illegal debris dumping will be seized, in addition to penalties. The new system will ensure real-time monitoring, as GHMC officials will capture photos, upload violation details, and collect fines digitally. The corporation has also announced that sanitation violations will now be tracked online, just like traffic fines. PTC/HYD 9

**TGCSB:** Telangana Cyber Security Bureau (TGCSB) has busted a major cyber fraud operation running out of a fake call center in Patrika Nagar, Hi-Tech City in Hyderabad. A total of 63 individuals, primarily from North Eastern States were found working at fraudulent establishment, engaging in cybercrimes targeting NRIs and US Citizens. The operation, conducted by TGCSB, led to the arrest of 63 key suspects. TGCSB Director-General of Police, Shikha Goel said the accused, working at Exito Solutions, a fake call center, impersonated customer care representatives of PayPal to deceive victims. The police recovered 52 mobile phones used in fraudulent activities, 63 laptops, 27 ID Cards of Exito Solutions.PN9

**WOMEN'S DAY:** Union Minister for Coal and Mines Kishan Reddy said that his ministry propose to have exclusive mines for women in few mining companies across India. He said the exclusive mine will have all women team from worker to Officer and also plan to provide reservation for women in Mining industry. Kishan Reddy announced this while addressing a gathering of women in its first pre-event "Celebrating Women in Mining Sector" - on the eve of Women's International Day held in Hyderabad today.The Union Minister said he will discuss the issue with the Prime Minister soon. Highlighting the pivotal role women are playing in shaping India's future, especially in the mining sector. Kishan Reddy said the country will achieve Vikasit Bharat goal by 2047 if women percentage is more than 50 per cent in all sectors. **(SOUND BYTE –KISHAN)**He said the Union government under the leadership of Prime Minister Narendra Modi introduced many schemes for women including 33 per cent reservation for women , "Beti Padao Beti Bachao" PM Mudra Yojana, and Ujjwala Yojana, have yielded successful results. Union Minister of State for Mines Satish Chandra said his Ministry is doing whatever is possible for women and still needs to be done. He said to achieve Atma Nirbar Bharat participation of women is important. **(SOUND**

**BYTE –SC)**The Union Ministers gave away Certificate of Appreciation to women work force working in various Mines. State Women and Child Welfare Minister Seethakka, Farida M Naik Joint Secretary (Mines) were among others present. SDP 20

**PREZ - WOMEN'S DAY:** President Droupadi Murmu will inaugurate a national conference in New Delhi on International Women's Day on the 8th of this month. The Conference is being organised on the theme of "Nari Shakti Se Viksit Bharat" by the Women and Child Development Ministry. Women from various fields will participate in the event. Union Minister for Women and Child Development, Annpurna Devi said the day provides an opportunity to discuss multi-faceted development of women and remove obstacles to achieve the goal. NSD 9

**PONNAM:** State Backward Classes Welfare Minister Ponnam Prabhakar today asked the Hyderabad police to be tough on criminals and work effectively to provide justice to victims. He said that since Hyderabad is a cosmopolitan city, tourism and IT were developing on a massive scale. Speaking after inaugurating the new office building of DCP East Zone in Amberpet, Minister said the CCTVs made the task of police easy to catch criminals and deal with them with an iron hand. The police personnel should be supportive towards those who visit the police station seeking help. PTC/HYD 8

**HEADLINES**

1. Union Minister for Coal and Mines Kishan Reddy says his ministry propose to have exclusive mines for women in few mining companies across India.
2. BRS working President K T Rama Rao allege that despite having reports warning about the seismic activities at the SLBC tunnel site, the State government continued tunnel operations for its selfish gains,

3. The state Cabinet meeting, Chaired by Chief Minister Revanth Reddy begins at the Secretariat this evening to discuss crucial policy decisions.

4. State Minister Ponnam Prabhakar asks Hyderabad city police to be tough on criminals and work effectively to provide justice to victims.

**ORDER-**WOMEN'S DAY – KTR SLBC – SECRETARIAT -TUNNEL - **BREAK** – PRABHAKAR –TGCSB– PONNAM – GHMC – WEATHER - TTD – PREZ'S WOMEN DAY – OTHER ITEMS IF ANY….